
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 04 జూన్ 2025

# ధర్మవరం పట్టణంలో భారతీయ జనతా పార్టీలోకి భారీ చేరిక

- వైసీపీకి చరమగీతం - ప్రజల తీర్పు కళ్లకు కట్టిన తీర్పు
- సత్యం అంటే సత్యకుమార్ %-% ధర్మవరం అభివృద్ధికి అంకితమైన నాయకుడు.
- ధర్మవరం హ్యాండ్లూమ్ క్లస్టర్, డయాలసిస్ సెంటర్, హెర్బల్ పార్కులతో అభివృద్ధికి దిక్సూచి మంత్రి సత్య కుమార్ యాదవ్
- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.



ధర్మవరం, జూన్ 3 (అనంత ప్రభ )
ధర్మవరం పట్టణంలోని 17వ వార్డు చెందిన చెన్నారెడ్డి వారి మిత్రబృందం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు వీరికి పార్టీ కండువాలు కప్పి, వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు గారు మాట్లాడుతూ %-% 2024 జూన్ 4వ తేదీ ఆంధ్రప్రదేశ్ ప్రజల చరిత్రలో మరిచిపోలేని రోజు. ఇది రాష్ట్ర ప్రజలు జగన్ మోహన్ రెడ్డి శాసనాన్ని తిరస్కరించిన, ప్రజా ఆగ్రహం తాళాలను తెంపిన, ఒక నిజాయితీగల నాయకుడైన సత్యకుమార్ యాదవ్ కి విజయాన్ని అందించిన ప్రత్యేకమైన రోజు, అని పేర్కొన్నారు. జగన్ పాలనపై ఘాటు విమర్శలు 2019 నుండి 2024 వరకూ రాష్ట్రాన్ని శాడిస్టుగా పాలించిన జగన్ రెడ్డి పాలన ఒక వినాశకర అధ్యాయం. మత, కుల, వర్గాలు అన్నీ మరిచి ప్రతి ఒక్కరిని మోసగించిన వైసీపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, యువత, మహిళలు %-% ఎవ్వరూ మినహాలేదు, అని ఆయన విమర్శించారు. బీజేపీ గెలుపు %-% అభివృద్ధికి నాంది ధర్మవరం ప్రజలు అత్యంత విశ్వాసంతో ఓటేసి, సత్యకుమార్ యాదవ్ గారిని శాసనసభకు పంపడమే కాదు, ఆయనకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించబడేలా చేశారు. వైద్య శాఖ అనేది 24 గంటల సేవ అవసరమయ్యే శాఖ అని, అలాంటి శాఖను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తూ, అదే సమయంలో ధర్మవరం అభివృద్ధికి కృషి చేస్తున్న ఘనత ఆయనదని హరీష్ బాబు చెప్పారు.
ధర్మవరం అభివృద్ధికి మంత్రి సత్య కుమార్ యాదవ్
రూ. 35 కోట్లతో ధర్మవరం హ్యాండ్లూమ్ క్లస్టర్, 10 పడకల డయాలసిస్ సెంటర్ స్థాపన, రూ. 23 లక్షలతో ఏరియా ఆసుపత్రి రోడ్ల నిర్మాణం, 100 పడకల ఆసుపత్రిని 150 పడకలకు విస్తరణ,
రామ్ నగర్, మాత్మ గాంధీ నగర్‌లో హెర్బల్ పార్కులు (కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ మద్దతుతో ఏర్పాటు చేయనున్నారు. అలాగే హరీష్ బాబు గారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి గారు 2019%-%24 మధ్య ఏ అభివృద్ధి పనీ చేయలేదు. ఒక్క ఇటుక వేసిన ఘనత కూడా లేదు. ధర్మవరం ప్రజలు గతంలో చేసిన పొరపాటుని సరిదిద్దుకొని ఈసారి అభివృద్ధికి ఓటు వేశారు, అని హరీష్ బాబు విమర్శించారు. సత్యకుమార్ గారి వ్యక్తిత్వంపై ప్రశంసలు సత్యం అంటే సత్యకుమార్. ఆయనే నిజాయితీకి, నీతికి, నిస్వార్థ సేవకు మారుపేరు. ఆయన కాలిబర్‌కు సమానమైన నాయకత్వం రాష్ట్రంలో మరెవరికీ లేదు. ఆయన భూకబ్జా, వడ్డీ, పేకాట, వ్యభిచార గుహలకు వ్యతిరేకంగా నిలబడ్డ ఏకైక నాయకుడు, అని పేర్కొన్నారు. అలాగే హరీష్ బాబు గారు జూన్ 4న ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం వద్ద విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రజలందరూ తమ ఇళ్ల వద్ద దీపాలు వెలిగించి, ముగ్గులు వేసి, పండుగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, ఎస్టి మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ నాయక్, మైనార్టీ నాయకులు నబి రసూల్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, కుంచపు నారప్ప, ఏలుకుంట్ల లక్ష్మీనారాయణ, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ, చిగిచెర్ల ఆదినారాయణ, మహిళా నాయకురాలు రాధమ్మ, మహాలక్ష్మి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు చంద్రబాబు నైజం నగర మేయర్ మహమ్మద్ వసీం




అనంతపురం, జూన్ 3 (అనంత ప్రభ )
రాష్ట్రంలో వెన్నుపోటుకు ఆద్యుడు చంద్రబాబు నాయుడు అని అన్ని వర్గాలను మోసం చేయడం ఆయన నైజమని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.మేయర్ మహమ్మద్ వసీం తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ నుండి నేడు నమ్మి ఓట్లు వేసిన ప్రజలు వరకు,అందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి వెన్నుపోటు బాధితులే అన్నారు. గత ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ప్రజలతో ఓట్లు వేయించుకుని యేడాది గడుస్తున్నా వాటి గురించి పట్టించుకోకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు అంటున్న సీఎం చంద్రబాబు నాయుడు హామీలు ఇచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితి గురించి తెలియదా అని ప్రశ్నించారు. సంపద సృష్టించి సంక్షేమ పథకాలను అందిస్తామని ఎన్నికల సమయంలో చెప్పారని యేడాది గడుస్తున్నా ఎందుకు సంపద సృష్టించలేకపోతున్నారన్నారు.అదే విధంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని,వాలేంటిర్ లకు 10 వేలు ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే రేషన్ వాహన డ్రైవర్లు,మద్యం షాప్ లలో పనిచేసే వారిని ,వాలేంటిర్ లను తొలగించి 3 లక్షల మంది ఉద్యోగాలు తీసేసి వారి పొట్టకొట్టారన్నారు.నాడు వైసీపీ పాలనలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరుగా ప్రజల ఖాతాలలో సంక్షేమ పథకాల నిధులు జమచేసి ఆర్థిక భరోసా ఇచ్చారన్నారు .నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినా,ఎన్నికల హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన వారిపై పోలీసులను అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని విమర్శించారు.ఎన్నికల హామీల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకు వైకుంఠ పాళీ అంటున్నారని విమర్శించారు.సూపర్ సిక్స్ హామీలు అమలు కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు నగరంలోని పాతూరు చెన్నకేశవ దేవాలయం నుండి కలెక్టరేట్ వరకు వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించే వెన్నుపోటు కార్యక్రమంను విజయవంతం చేసి ప్రభిత్వానికి బుద్ధి చెపుదామని పేర్కొన్నారు.సమావేశంలో కార్పొరేటర్లు సాకే చంద్రలేఖ,కమల్ భూషణ్,వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు ,నాయకులు కుళ్లయిస్వామి, దాదు,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీరు కోసం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసిన మహిళలు

- ధర్మవరం పట్టణంలో జూన్ 21 తర్వాత ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాదయాత్ర.
- ప్రజల ఇంటి ముంగిలికి మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి నడక.
- మంత్రిగా పదవీ బాధ్యతలలో ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సత్యకుమార్ యాదవ్ గారి పాదయాత్ర.
- ప్రతి అడుగూ ధర్మవరం ప్రజల అభివృద్ధికి ప్రతీక.
- ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే సత్యకుమార్ యాదవ్ గారి పాదయాత్ర.
- ప్రతి వీధిలో ప్రజలతో నడక మార్గంలో సత్యకుమార్ యాదవ్ పాదయాత్ర.



ధర్మవరం, జూన్ 3 (అనంత ప్రభ )
ధర్మవరం శాసనసభ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి, రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించి గడిచిన ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు ధర్మవరం పట్టణ ప్రజల మధ్యకు మరోసారి నడక మార్గంలో వస్తున్నారు.
ఈ నెల 4వ తేదీన ప్రారంభం కావలసిన పాదయాత్ర, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించనున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారిక కార్యక్రమం %-% అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మంత్రి గారు పాల్గొననున్న నేపథ్యంలో, పాదయాత్రను జూన్ 21వ తేదీ పైన వాయిదా వేశారు. యోగా కార్యక్రమం ముగిసిన వెంటనే పాదయాత్ర ప్రారంభమవుతుంది. ఈ పాదయాత్రలో భాగంగా మంత్రి గారు ధర్మవరం పట్టణంలోని ప్రతి వీధిని సందర్శిస్తూ, ప్రజల అభిప్రాయాలను నేరుగా తెలుసుకోనున్నారు. గత ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలనపై ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ స్వీకరించి, రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు దారి తీసేలా చర్చలు జరగనున్నాయని మంత్రిగారి కార్యాలయం వెల్లడించింది. ఈ పాదయాత్ర ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే వేదికగా మారనుంది. ప్రజల సమస్యలు వినడం, పరిష్కార మార్గాలను సమీక్షించడం, అభివృద్ధి అజెండాను ముందుకు తీసుకెళ్లడం వంటి ముఖ్య ఉద్దేశ్యాలతో ఈ పాదయాత్ర నిర్వహించనున్నారు.

# మౌలిక వసతులతో కూడిన ధోబిఘాట్లను ఏర్పాటు చేయాలి




అనంతపురం, జూన్ 3 (అనంత ప్రభ )
మౌలిక వసతులతో కూడిన ధోబిఘాట్లను ఏర్పాటు చేయాలని రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. లింగమయ్య జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ కు మంగళవారం కలెక్టరేట్లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. లింగమయ్య రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ మాట్లాడుతూ... రజకులమైన మేము మైల బట్టలు ఉతకడానికి మాకు సరైన నీటి సౌకర్యం లేక, దోభి ఘాట్లు లేక, మాకు ఉపాధి లేక మా కుటుంబాలను, పోషించుకోలేక మా పిల్లలను, చదివించుకో లేక మా కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి దుర్భర జీవితాలు,అనుభవిస్తున్నామన్నారు. దయచేసి మాకు జిల్లా పంచాయతీ రాజ్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఫండ్ జనరల్ ఫండ్ ,ద్వారా మాకు. 1. బుక్క రాయసముద్రం మండలం. చాకలి ఐలమ్మ కాలనీ నందు మరియు. 2.గార్లదిన్నె మండలం కల్లూరు నందు మరియు 3.పామిడి గ్రామము నందు మరియు 4. యాడికి గ్రామం నందు మరియు 5.యాడికి మండలం కుప్పాల గ్రామము నందు మరియు 6.సింగనమల.సోధన పల్లి గ్రామము నందు మరియు 7.పెద్దవడుగూరు నందు ఏర్పాటు చేసి మాకు ఉపాధి అవకాశములు కల్పించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రజక వృత్తిదారుల సమాఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూడేరులో త్రాగునీటి బోరును వేయించిన పయ్యావుల బ్రదర్స్



కూడేరు ,జూన్ 3 (అంతప్రభ)
కూడేరు మండల గ్రామపంచాయతీలో పలు కాలనీలలో త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న మహిళలు సోమవారం రోజున ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతూ జాతీయ రహదారిపై బైఠాయించడంతో రాష్ట్ర ఆర్థిక మంత్రి , తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసుల మండల తెదేపా నాయకులతో చరవాణి ద్వారా సంభాషించి త్రాగునీటిపై సమస్యను అడిగి తెలుసుకున్నారు. అందుకు గ్రామ సర్పంచ్ మండల తెదేప నాయకులు కూడేరు మండల కేంద్రంలోని త్రాగునీటి సమస్య ను పరిష్కరించాలని రాష్ట్ర తెదేప సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులకు విన్నవించగా అందుకు స్పందించిన తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ప్రత్యేక చొరవతో గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగ లలితమ్మ ఆధ్వర్యంలో నాలుగు ట్యాంకర్ల తో మంచి నీటిని మండల కేంద్రంలోని పలు కాలనీలకు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో త్రాగినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు చొరవతో వెంటనే సోమవారం రాత్రి కుడికాలువ కింద గ్రామ సర్పంచు బోరు వేయించగా బోరు లో నీరు పుష్కలంగా వస్తున్నట్లు గ్రామ సర్పంచ్ లలితమ్మ మండల తెదేపా నాయకులు తెలియజేశారు. పుష్కలంగా లభ్యమైన బోరు నీళ్లను గ్రామపంచాయతీ పైపులైనుకు కనెక్షన్ చేసి తాగునీరు ప్రజలకు అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బాటా వెంకటేష్, బొమ్మయ్య, జయ ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపిటిసి భాస్కర్ గౌడ్,శ్రీధర్ నాయుడు,అంకె ఎర్రిస్వామి, గొల్ల వెంకటేష్ యాదవ్, ముని,కలందర్,నారాయణస్వామి స్థానిక తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులు కు నిత్యవసర సరుకులును ఇంటి వద్దకే పంపిణీ చేయండి, తహసిల్దారు



ఆత్మకూరు, 3 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల వ్యాప్తంగా అన్ని చౌక ధరల దుకాణా దారులు కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు నిత్యవసర సరుకులు ను కార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని తహశీల్దారు లక్ష్మీ నాయక్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ మేరకు 65 సంవత్సరాల కలిగిన వయోవృద్ధులకు, వృద్ధులకు అనారోగ్య కారణంగా ఇబ్బందిగా ఉన్న మరియు వికలాంగుల (శారీరక వికలాంగులు, మరియు దృష్టిలోపం) ఉన్న కార్డుదారులకు నిత్యవసర సరుకులను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటి వద్దకే పంపిణీ చేయాలని కార్డుదారులందరు మీకు అనుకూలమైన సమయం నందు 1 వ తేదీ నుండి 15వ తేదీ లోపు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల లోపు నిత్యవసర సరుకులు పొందవచ్చని తహశీల్దారు అన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని చౌక ధరల దుకాణదారులందరు కార్డుదారులకు పంపిణీ సమయంలో అందుబాటులో ఉండి కార్డుదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని నిత్యవసర సరుకులు పంపిణీ సమయంలో కార్డుదారులకు ఎటువంటి అసౌకర్యం కలిగించిన పంపిణీ లో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ తెలియజేశారు



AP 4PG 04 06 2025 WEDNESDAY qxp_Layout 1 03-06-2025 10:52 PM Page 2



# రేషన్ బియ్యాన్ని వృద్ధుల ఇంటి వద్దనే పంపిణీ చేసిన తహసిల్దార్



యాడికి, జూన్ 3(అనంత ప్రభ)
ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ సరుకుల కోసం 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన రేషన్ కార్డుదారులు రేషన్ దుకాణాలకు వచ్చి సరుకులు తీసుకెళ్లాల్సిన అవసరం లేదని యాడికి మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. మంగళవారం యాడికి మండల కేంద్రంలోని కోన రోడ్డు సమీపంలో మరియు రాయలచెరువు గ్రామంలోని వృద్ధులకు వారి ఇంటి వద్దకే రేషన్ పంపిణీ తహసిల్దార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 5వ తేదీ లోపల 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారుల ఇంటి వద్దకే వచ్చి రేషన్ డీలర్లు వారికి కేటాయించిన సరుకులు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు

# అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, జూన్ 3(అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో బీసు శ్యాంప్రసాద్ (రిటైర్డ్ పోస్టుమాస్టర్) భార్య సుగుణమ్మ, కుమారుడు బిసు జాషువా, కోడలు జయప్రద, మనవళ్లు శ్యామ్ రిచ్, శ్యామ్ రిక్కీ వీరి కుటుంబము అగాపే ఆశ్రమాన్ని ప్రేమించి ఎంతోమంది ఎన్నో విధాలుగా సహాయం చేస్తున్నారు. మేము కూడా మా వంతుగా ఏదైనా ఆశతో ఆశ్రమంలోని నిరాశ్రయులకు భోజనాలు ఏర్పాటు చేయాలని తలంచి కుటుంబముతో కలిసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితుడు మహేంద్ర కుటుంబం మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు

# పదోన్నతిపై వెళ్లిన వెంకటలక్ష్మికి సన్మానం



యాడికి, జూన్ 3(అనంత ప్రభ)
యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పి హెచ్ ఎన్ గా పనిచేసి పెద్దవడుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు సి హెచ్ ఓ గా పదోన్నతిపై వెళ్లిన పి వెంకటలక్ష్మి గారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి, సి హెచ్ ఓ జూవేదా, ఆప్తాలమిక్ ఆఫీసర్ మధుసూదన్ రాజు, తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు, సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఎల్ డి కంప్యూటర్లు సరిత దేవి, ఏఎన్ఎంలు, ఎం.ఎల్.హెచ్.పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# వైసీపీ కార్యకర్తను పరామర్శించిన నాయకులు



యాడికి, జూన్ 3(అనంత ప్రభ )
యాడికి మండల పరిధిలోని బోయరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైకాపా మండల జాయింట్ సెక్రెటరీ మారుతి కుమార్ తెదేపా నాయకులు కార్యకర్తల దాడిలో గాయపడి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి యందు చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకున్న యాడికి వైసీపీ మండల కన్వీనర్, తూట్రాలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ సంజీవరాయుడు, రాయల చెరువు వైసీపీ సమన్వయ కర్త తలారి నాగేష్ , చందన సీనియర్ వైసీపీ నాయకుడు వెంకటరామిరెడ్డి పరామర్శించారు. అధైర్య పడొద్దు అండగా మేము ఉంటామని భరోసా కల్పించారు.

# నేడే వెన్నుపోటు నిరసన ర్యాలీ



ఉరవకొండ, జూన్ 3 (అనంతప్రభ)
ఉరవకొండలో జూన్ 4న వెన్నుపోటు నిరసన ర్యాలీ కార్యక్రమనికి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.రేపు ఉదయం 10 గంటలకి ఉరవకొండలో ఈ కార్యక్రమం ఉరగాద్రి కళ్యాణ మండపం నుంచి ప్రారంభమై ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని ఆయన కోరారు.

# గుమ్మేపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో భాస్కర్



శింగనమల, జూన్ 3 (అనంత ప్రభ )
సింగనమల మండలం గుమ్మేపల్లి మరియు కల్లుమడి గ్రామాలను ఎంపీడీవో భాస్కర్. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవీందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గ్రామాల పర్యటనలో భాగంగా మంగళవారం గుమ్మేపల్లి గ్రామంలో సర్పంచ్ దేగల లలితమ్మ అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి గుమ్మేపల్లి గ్రామంలో పర్యటించారు ఈ సందర్భంగా ఎంపీడీవో భాస్కర్ గుమ్మేపల్లి గ్రామంలో బీసీ కాలనీ లో గత 30 సంవత్సరాల క్రితం వేసిన పైప్లైన్ దెబ్బ తినడంతో అలాగే ఫ్లోరైడ్ సమస్య వల్ల దాదాపు 100 కుటుంబాలకు తాగునీటి సమస్య గుర్తించడం జరిగింది. అలాగే గత తెలుగుదేశం ప్రభుత్వంలో గుమ్మేపల్లి మరియు ఏకుల నాగేపల్లి గ్రామాలలో అర్ధాంతరంగా నిలిచిపోయిన అంగన్వాడి భవనాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ గుమ్మేపల్లి గ్రామంలో ఫ్లోరైడ్ సమస్య ఉండడంతో ల్యాబ్ కు పంపించడం జరిగిందని ఈ సమస్యలను సింగనమల గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ తెలియజేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని జరగబోయే మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ఈ అంశంపై చర్చిస్తామని ఆయన గుమ్మేపల్లి గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులు పంచాయతీ సెక్రెటరీ నాగరాజు సచివాలయం ఇంజనీరింగ్ ఏ ఈ ఓబిరెడ్డి నాయకులు దేగల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# రాకెట్లలో ఆశాడే కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ పావని



ఉరవకొండ ,జూన్ 3 (అనంత ప్రభ)
ఉరవకొండ మండలం రాకెట్ల రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పీహెచ్సీ డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఆశా డే నిర్వహించారు. ఈ సంధ-ర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ కలుషితమైన నీరు , ఆహారం తీసుకోవడం వలన అతిసార వ్యాధులు ప్రభలుతాయని అందువలన చిన్నపిల్లలు, వృద్ధులలో అతిసార మరణాలు ఎక్కువగా ఉన్నాయని శుభ్రమైన ఆహారం తీసుకోవాలని కాచి చల్లార్చిన నీటిని తాగడం ద్వారా అతిసార నివారించ వచ్చునని ఆమె అన్నారు. అతిసారా నివారణ పై ప్రజలలో విస్తృతంగా స్థాయి అవగాహన కలిగించాలని డాక్టర్ పావని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఆశా ఈ అప్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని ప్రెగ్నెన్సీ కిట్లు తగినంతగా నిలువ ఉంచుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎం.డి షఫీ, సూపర్వైజర్లు శేఖర్,స్వర్ణలత, ఏఎన్ఎంలు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు లు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల కు ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేసిన సి ఎస్ డి టి లక్ష్మీదేవి



కూడేరు, 3 (అనంత ప్రభ)
కూడేరు మండలంలోని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిప్యూటీ తహశీల్దారు సూర్య ప్రతాప్ యాదవ్ , సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు లక్ష్మీదేవి మంగళవారం రోజున కూడేరు పంచాయతీలోని వికలాంగుల ఇంటి వద్దకే రేషన్ (నిత్యవసర) సరుకులను పంపిణీ చేశారు.అన్ని చౌక ధరల దుకాణా దారులు కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు నిత్యవసర సరుకులు ను కార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు లక్ష్మీదేవి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ మేరకు 65 సంవత్సరాల కలిగిన వయోవృద్ధులకు, వృద్ధులకు అనారోగ్య కారణంగా ఇబ్బందిగా ఉన్న మరియు వికలాంగుల (శారీరక వికలాంగులు, మరియు దృష్టిలోపం) ఉన్న కార్డుదారులకు నిత్యవసర సరుకులను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటి వద్దకే పంపిణీ చేయాలని కార్డుదారులందరు మీకు అనుకూలమైన సమయం నందు 1 వ తేదీ నుండి 15వ తేదీ లోపు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల లోపు నిత్యవసర సరుకులు పొందవచ్చని మండల వ్యాప్తంగా ఉన్న అన్ని చౌక ధరల దుకాణదారులందరు కార్డుదారులకు పంపిణీ సమయంలో అందుబాటులో ఉండి కార్డుదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని నిత్యవసర సరుకులు పంపిణీ సమ-యంలో కార్డుదారులకు ఎటువంటి అసౌకర్యం కలిగించిన పంపిణీ లో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని సి ఎస్ డి టి లక్ష్మీదేవి తెలియజేశారు.

# విధులు సక్రమంగా నిర్వర్తించాలి



ఉరవకొండ టౌన్ ,జూన్ 3 (అనంతప్రభ)
ఉరవకొండ అంగన్వాడి టీచర్లకు సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఏసి డిపిఓ సిడిపిఓ,ఎల్లమ్మ ఆధ్వర్యంలో టైం ప్రకారం అంగన్వాడి సెంటర్ ఓపెన్ చేయాలి. నవచేతన పుట్టినప్పటి నుండి మూడు సంవత్సరాల లోపల పిల్లలు, ఆధార్ శీలా 3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలని గుర్తించడము. ప్రతిరోజు పి పి1, పి పి2 కార్యక్రమాలు నిర్వహించాలి, బాల సంజీవిని యాపు, పోషణ ట్రాకర్ యాప్ లో లబ్ధిదారులు కరెక్ట్ గా ఉండాలి. స్టాక్ ఓబీలు కరెక్ట్ గా చేయాలి, పోషణ ట్రాకర్ యాప్ లో ఈ కేవైసీలబ్ధిదారుల ఫేస్ క్యాప్చర్ చేయాలి. అంగనవాడి కార్యకర్తలకు క్యాలెండర్ పంపిణీ చేశారు.. టైం టేబుల్ ప్రకారం ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించాలి మెనూ ప్రకారం పిల్లలకు భోజనాలు చేసి పెట్టాలని తెలియజేయడం జరిగినది.
ఈ రోజు నుండి అంగనవాడి కేంద్రం సమయము ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయ కుమారి, రాజమ్మ, రబి యా, తిరుపాల్ బాయి, తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ ఈ కేడి. అంగన్వాడి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ ఎల్లమ్మ

# భారీ వర్షాలను ఎదుర్కోడానికి సన్నద్ధంగా ఉండాలి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి, జూన్ 3 (అనంతప్రభ)
ప్రస్తుత వర్షాకాలంలో వచ్చే మూడు నెలలపాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీనిని ఎదుర్కొనడానికి యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు రాబోయే మూడు నెలల కాలంలో జిల్లాలో భారీగా వర్షాలు కురు-స్తాయని ముందిస్తూ ఏర్పాట్లు భాగంగా సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ వీ రత్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు మూడు నెలల కాలంలో
వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకూడదని స్పష్టం చేశారు. అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలే కాకుండా, ఒకవేళ ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే, ఆ తరువాత చేపట్టాల్సిన చర్యలపై కూడా సన్నద్ధంగా ఉండాలని సూచించారు. దీనికోసం అన్ని శాఖలు క్షేత్రస్థాయిలో పర్యటించి, మూడు రోజుల్లోగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. సన్నద్ధతపై ఆర్డిఓలు వారానికిసారి తమ డివిజన్లో సమీక్ష నిర్వహించి నివేదికను అందించాలని సూచించారు.

నీటి పారుదల శాఖ

జిల్లాలో వర్షాల కారణంగా చెరువులకు, కాలువలకు ఎక్కడా గండి పడకుండా చూడాలని, దీనికోసం ముందుగానే వాటిని పరిశీలించి నివేదిక త-యారు చేయాలని కలెక్టర్ చెప్పారు.నీటిపారుదల శాఖ ట్యాంకుల నీటి మట్టాల నివేదికలను ప్రతి 3 రోజులకు ఒకసారి నివేదికలు నాకు సమర్పించాలి.
మండల స్థాయిలో ఎంపిడిఓ, తాహసీల్దార్, నీటిపారుదలశాఖ ఏఈలు కమిటీగా ఏర్పాటై, క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. గండి పడే అవకాశం ఉన్నచోట తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ



ఆత్మకూరు, జూన్ 3 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల పరిధిలోని పంపునూరు గ్రామంలో మంగళవారం సంధర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యోదయనే స్వామివారికి పాలాభిషేకం, పంచామృత అభిషేకం , అలంకరణ,ఆకుపూజ ,అర్చన, పల్లకి సేవ,మహానైవేద్యం , మహామంగళహారతి నిర్వహించడమైనది. ఈ అభిషేకాల యందు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యాక్రమంలో భాగంగా మంగళవారం దేవస్థానం సన్నిధిలో యోగ టీచర్ నాగరాజు శిక్షణ లో భక్తులందరి చేత యోగాశనాలు వేయించి యోగ ప్రాముఖత్యను వివరించడం జరిగింది

# ఇంటి వద్దకే రేషన్ పంపిణీ



శింగనమల, జూన్ 3 (అనంత ప్రభ )
శింగనమల నియోజకవర్గ శాసనసభ్యురాలు బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు శింగనమల మండల కేంద్రంలో రెవిన్యూ అధికారులు వీఆర్వో తాతయ్య షాపు , 31 వ రేషన్ డీలర్ మసూద్ వలి వృద్ధులకు దివ్యాంగులకు.ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేస్తున్నారు

# నేడే 'వెన్నుపోటు దినం' ర్యాలీ కి పెద్ద ఎత్తున తరలిరండి, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి




రాప్తాడు, జూన్ 3 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు మండల కేంద్రంలోని బుధవారం 4-6-2025 తేదీన ఉదయం 9 గంటలకు "వెన్నుపోటు దినం" ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు,వైఎస్ఆర్ సీపీ ముఖ్యనాయకులు, అనుబంధ విభాగం నాయకులు, వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు, ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా అలాగే ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా పాత్రికేయ మిత్రులు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని కవరేజ్ చేయవలసిందిగా మనవి.

# అర్ధాంతంగా ఆగిపోయిన వంతెనకు భూమి పూజ, చురుకుగా సాగుతున్న పనులు



ఉరవకొండ,జూన్ 3 (అనంత ప్రభ)
కనేకల్ మండలం మీనా హళ్లి హెచ్ఎల్సీ వంతెన కూలిపోయి ఏళ్లు గడుస్తున్న పట్టించుకునే వారే కరవయ్యారు. కూటిమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన ఏడాది లోపల సోమవారం భూమి పూజ చేసి పన్నులు ప్రారంభించారు. ఆగిపోయిన హెచ్ ఎల్ సి వంతెనకు రూ. 60 లక్షలు నిధులు మంజూరు చేసి న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులకు ఈ గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ వంతెన కూలిపోయినప్పటినుండి నల్ల రేగడి భూముల్లో చాలామంది భూములు బిడుగా మారిపోయాయి. అర్చకుడు కిరణ్ స్వామి భూమి పూజ లో మంత్రాలు ,పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు పి ,ఆనంద రెడ్డి, నామాల వెంకటేశులు, జలంధర్ రెడ్డి, నితిన్ కుమార్ రెడ్డి, డి ,బాలచంద్ర,మర్రి స్వామి, కమ్మరచేడు ఎర్రి స్వామి,జంబమ్మ ఎర్రి స్వామి, బసవరాజు, నాగరాజు, బోయ ఎర్రి స్వామి, బాలరాజు, రాముడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 65ఏళ్లు వృద్ధులకు బియ్యం పంపిణీ చేసిన డిప్యూటీ తాసిల్దార్.



ఉరవకొండ, జూన్ 3 (అనంత ప్రభ)
కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు కనేకల్ పట్టణంలోని షాప్ నెంబర్ 21, 43 చౌక ధాన్యపు డిపోలో పరిధిలోని మానసిక శరీరక వికలాంగులకు 65, ఏళ్లు వృద్ధులకు బియ్యం పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విశ్వనాథ్ మంగళవారం పాల్గొన్నారు. ప్రభుత్వం ఉత్తర్వులను తప్పక పాటించి కార్డుదారులకు అసౌకర్యం కలుగకుండా నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ నుండి 5వ తారీఖు వరకు ఉదయం ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, డీలర్లు పాల్గొన్నారు.









# నేరేడుపండు ప్రయోజనాలు

నేరేడు పండుని ఆంగ్లంలో ఆప్రికాట్ అంటారు. శీతల ప్రాంతాలలో ఎక్కువగా దొరుకుతుంది. ఆప్రికాట్ మరియు డ్రై ఆప్రికాట్ తినడం వలన అధిక మొత్తంలో మనం ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మన ఆహారంలో భాగంగా డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం మన ఆరోగ్యానికి అత్యంత మంచిది, అలాంటి డ్రై ఫ్రూట్స్ లో ఒకటి అయినా ఆప్రికాట్ ని ప్రతి రోజు తీసుకోవడం ఇంకా మంచిది.

ఆప్రికాట్ లో అధిక మొత్తంలో పోషక విలువలు మినరల్స్ ఉంటాయి, ఆప్రికాట్స్ లో స్థూల పోషకాలు మరియు సూక్ష్మ పోషకాలు కూడా ఉంటాయి. అందువలన ప్రతి రోజు ఆప్రికాట్ తీసుకోవడం వలన చాలా రకాల రుగ్మతలను దూరం చేసుక్కోవచ్చు.

## రక్తం పెరగడానికి నేరేడుపండు ఎలా ఉపయోగపడుతుంది ?

డ్రై ఆప్రికాట్ రక్తం పెరగటానికి చక్కగా పనిచేస్తాయి, ప్రతి రోజు ఆప్రికాట్ తినడం వలన హిమోగ్లోబిన్ ఉత్పత్తి పెరుగుతుంది, దీనిలో ఉండే కాపర్ ఇరాన్ గా శోషించబడుతుంది. వీటిలో ఉండే సెల్యులోస్ లాంటి పిచూ పదార్థాలు ఉండటం వలన శరీరంలోని నీటి స్థాయిని సమృద్ధిగా ఉంచడానికి సహకరిస్తాయి.
ఆప్రికాట్స్ లోని స్థూల పోషకాలు

100 గ్రాముల ఆప్రికాట్స్ లో 260 గ్రాముల శక్తి ఉంటుంది, 0. 5 గ్రాముల fat ,60 గ్రాముల కార్బోహైడ్రేట్స్, పోటీన్స్ 3.5 గ్రాములు, 7.6 గ్రాముల ఫైబర్ ఉంటుంది.

## ఆప్రికాట్స్ లోని సూక్ష్మ పోషకాలు

బీటా కెరోటిన్ 2163 మైక్రో గ్రాములు, విటమిన్ కె 3.1 మైక్రో గ్రామ్స్ , విటమిన్ ఇ 4.3 మిల్లి గ్రామ్స్, నియాసిన్ బి విటమిన్స్ 2. 5 మిల్లి గ్రాములు, పొటాషియం 1160 మిల్లి గ్రాముల
ఆప్రికాట్ తో కంటి చూపు మెరుగుపడుతుంది

నేరేడు పండు లో విటమిన్ ఏ మరియు విటమిన్ సి లు అధికంగా ఉంటాయి, విటమిన్ ఏ వలన దృష్టి మందగించడం వంటి సమస్యను తగ్గించి, కంటి చూపు మెరుగుపరిచి కంటి చూపు సక్రమంగా ఉండటంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి.

## డ్రై నేరేడు పండు లో ఉండే విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది

ఆప్రికాట్స్ లో యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి, ఆప్రికాట్స్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ మన శరీరంలో ఉండే విషపదార్థాలను బయటకు పంపించడానికి ఉపయోగపడుతాయి.

శరీరంలోని కాన్సర్ కారకాలు అయిన ఫ్రీ రాడికల్స్ ని నియంత్రించడానికి చక్కగా సహకరిస్తాయి.

## గుండె ఆరోగ్యంగా ఉండటానికి ఆప్రికాట్ మంచిది

ఆప్రికాట్ గుండె ఆరోగ్యంగా ఉండానికి చక్కగా ఉపయోగపడుతుంది అలాగే ఆప్రికాట్ లో ఉండే పొటాషియం వలన హార్ట్ బీట్ ని రెగ్యులేట్ చేయడానికి సహకరిస్తుంది. ఎముకలు వాటి పని తీరుని మెరుగుపరుస్తుంది.

ఆప్రికాట్ లో ఉండే కాటచిన్స్ మరియు క్లోరోజెన్స్ వలన 70% ఫ్రీ రాడికల్స్ తొలిగిపోవడం తో పాటు టాక్షిన్స్ అన్ని వెళ్ళి పోవడం జరుగుతుంది. మన శరీరంలోని రసాయన ప్రక్రియలో జరిగే అక్షిడేటివ్ స్ట్రెస్ వలన మన కణజాలం లోని డిఎన్ఏ కి హాని జరిగే అవకాశం ఉంటుంది, ఆప్రికాట్ లో ఉండే విటమిన్ ఏ, ఇ మరియు కె లు మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచి మరియు డిఎన్ఎ ఆరోగ్యంగా ఉండటానికి సహకరిస్తాయి.

ఆప్రికాట్ లో ఉండే విటమిన్లు మరియు మినేరల్స్ వలన చర్మ అందంగా కాంతి వంతగా ఉండటానికి మారియు మొటిమలు దూరం చేయడంలో కూడా చక్కగా పనిచేస్తాయి.

**షుగర్ వ్యాదిని సైతం తగ్గించే అద్భుతమైన పండు నేరుడు పండు(ఆప్రికాట్)**

నేరేడు గింజలలో మధుమేహం వ్యాదిని తగ్గించడానికి ఉపయోగపడె ఔషద విలువలు ఉంటాయి. నేరేడు పండును క్రమంగా తీసుకోవడం వలన మరియు నేరేడు పండులోని గింజలను పొడి చేసి చూర్ణం లాగా తీసుకవడం వలన రక్తంలోని చెక్కర స్థాయి తగ్గిపోయి షుగర్ వ్యాది అదుపులో ఉంటుంది. షుగర్ వ్యాది ఉన్నవారిలో ఇన్సులిన్ సక్రమంగా విడుదల జరగదు ఈ నేరేడు గింజలు రోజు సక్రమంగా తీసుకోవడం వలన ఇన్సులిన్ ఉత్పత్తి సక్రమనగా జరుగుతుంది.

నేరేడు గింజల చూర్ణాన్ని ఒక మూడు గ్రాముల పాటు మూడు పూటలు తీసుకోవడం వలన ఇన్సులిన్ చక్కగా విడుదల అవడం మరియు విడుదల అయిన ఇన్సులిన్ చక్కగా ఉపయోగకరంగా ఉండటానికి సహకరిస్తుంది. మధుమేహ వ్యాది ఉన్నవారికి ఎక్కువగా దాహం వేస్తూ ఉంటుంది. దహార్తిని తగ్గించడానికి రోజు నేరేడు పండు తీసుకోవడం లేదా నేరేడు గింజల చూర్ణం తీసుకోవడం ఉత్తమం.

## పైల్స్ ని తగ్గించడానికి నెరుడుపండు

నేరేడు పండు తినడం వలన పైల్స్ తగ్గిపోవడానికి సహకరిస్తాయి నేరేడు పండుకు మాలినాలను దూరం చెసి జీర్ణ సంబందిత సమస్యలను దూరం చేసే గుణం వలన శరీరంలోని మాలినాలను దూరం చేసి ఎటువంటి వ్యర్ధ పదార్థాలు లేకుండా పేగులను శుబ్రపరుస్తాయి మల బద్దకం సమస్యను దూరం చేస్తాయి.

# ఆముదం నూనెతో ఆరోగ్య ప్రయోజనాలు

పూర్వ కాలంలో ఆముదం నూనెను ఎక్కువగా వాడేవారు, కావున మన ఇంట్లో పెద్దల జుట్టు దృడంగా బలంగా పొడువుగా ఉండేది.
ఆముదం నూనె జుట్టు పెరగడానికి చాలా చక్కగా పనిచేస్తుంది ఈ ఆముదం నూనె వారానికి మూడు సార్లు జుట్టుకి పెట్టుకోవడం వలన జుట్టు బాగా పెరిగి చుండ్రు లేకుండా ఉండటానికి ఉపయోగపడుతుంది.
ఆముదం నూనె జుట్టుకి ఎలా పెట్టుకోవలో తెలుసుకుందాం.
ఆముదం నూనె జుట్టుకి పెట్టుకునేటప్పుడు కొబ్బరి నూనె కూడా కలిపి తీసుకోవాలి. కొబ్బరి ఆయిల్ లో విటమిన్ ఎ మరియు విటమిన్ కె లు కూడా ఉంటాయి.
అయితే ఆముదం నూనె 1 స్పూన్ తీసుకుంటే కొబ్బరి నూనె 2 స్పూన్స్ తీసుకోవాలి ఆముదం నూనె జీగాటగా ఉండటం వలన కొబ్బరి నూనె కలపడం మంచిది.
కొబ్బరి నూనె కాకుండా వేరే ఏ ఇతర నూనె అయిన పెట్టుకోవచ్చు. ఆముదం నూనె మరియు కొబ్బరి నూనె (జుట్టుకి వాడే ఇతర నూనెలు) ఈ రెండు రకాల నూనెలను తీసుకొని బాగా కలిపి జుట్టుకు అంటే తలకు పెట్టాలి, జుట్టు మొదటి బాగానికి అందేలా నూనె పెట్టాలి.
జుట్టుకు నూనె పెట్టిన తరువాత ఐదు నుండి పది నిమిషాల పాటు మర్దన చేయాలి. ఇలా చేయడం వలన తల బాగంలో రక్త ప్రసరణ బాగా జరిగి జుట్టు పెరగడానికి చక్కగా సహాయపడుతుంది

**ఆముదం నూనె ఉపయోగాలు**

ఆముదం నూనె వాడితే చాలా సమస్యలుకు పరిష్కారం దొరుకుతుంది.
సాధారణంగా నులిపురుగు మరియు మలబద్ధకం నివారణ కోసం ఆముదం నూనె ఎక్కువగా వాడుతారు. అయితే నాలుగు స్పూన్స్ కొబ్బరి నూనె తీసుకొని 2 స్పూన్స్ ఆముదం నూనె కలిపి మెత్తని వస్త్రాన్ని అందులో ముంచి పొట్ట మీద రాత్రి అంతా అలాగే ఉంచాలి. ఇలా చేయడం వలన ఉదయం వరకు నులి పురుగులు చనిపోతాయి.
ఆముదం నూనె కీళ్ల నొప్పులు తగ్గడానికి మంచి ఔషదంలాగా పని చేస్తుంది. కీళ్ల నొప్పులు ఉన్న చోట ఆముదం నూనెతో మర్దన చేయాలి. ఆముదం నూనెలో ముంచిన వస్త్రాన్ని నొప్పి ఉన్న చోట ప్లాస్టిక్ కవర్ తో కట్టాలి ఇలా ఒక గంట సేపు ఉంచాలి, ఆ తరువాత ఆ ప్రదేశంలో వేడినీటితో లేదా వేడి వస్తువుని పెట్టి కొద్దిసేపు మర్దన చేయాలి.



ఆముదం నూనె ముఖానికి కూడా పెట్టవచ్చు, ఎండ వల్ల కమిలిపోయి నల్లగా అయిన చర్మం మళ్ళీ మామూలుగా అవ్వాలి అంటే ఆముదం నూనె పూతలాగా పూసి ఒక గంట తరువాత కడగాలి.
ఆముదం నూనె చర్మ సౌందర్యానికి అద్బుత ఔషదం అని చెప్పవచ్చు, ఆముదం నూనెను చర్మం పైన పూతలాగా పూయాలి ఇలా చేయడం వలన చర్మం బిగుతుగా అవ్వడమే కాకుండా ముడతలు కూడా తగ్గుతాయి. ఆముదం చర్మం అడుగున ఉండే కొల్లజెన్ ఉత్పత్తిని పెంచుతుంది.

# చర్మం కాంతివంతం చేసే శెనగపిండి ఫేస్ ప్యాక్



శెనగపిండి ఫేస్ ప్యాక్ ఇది మచ్చులు, మొటిమలు, ఎండ వల్ల నల్లగా మారిన చర్మాన్ని మరియు అనేక చర్మ సమస్యలతో పోరాడుతుంది

శెనగపిండి ఫేస్ ప్యాక్ గురించి చెప్పాలంటే చర్మ సమస్యలను తగ్గించే అద్భుతమైన ఔషధం అని చెప్పవచ్చు శనగపిండిలో సహజంగా మొటిమలను తొలగించే కొన్ని లక్షణాలు ఉన్నాయి మరియు శతాబ్దాలుగా చర్మ సౌందర్యానికి భారతదేశంలో దీనిని మనం ఉపయోగిస్తున్నాము.

శనగపిండిలో ఉండే జింక్ ముఖంపై వచ్చే మొటిమలు కారణమయ్యే ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది మరియు అదనపు జిడ్డు (సెబమ్) ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది ఎర్రబడిన చర్మాన్ని తగ్గించి మీ చర్మం నీ అందంగా కాంతివంతంగా చేస్తుంది శెనగపిండి ఫేస్ ప్యాక్

## శెనగపిండి ఫేస్ ప్యాక్ ప్రయోజనాలు

శనగపిండిలో ఆల్కలైజింగ్ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు చర్మ సమతుల్యతను కాపాడుతుంది.
చర్మం లోపల ఉండే దుమ్ము మరియు విష పదార్థాలను తొలగిస్తుంది.
ముఖం నుండి అదనపు జిడ్డు తొలగిస్తుంది.
చర్మంపై తేమను సక్రమంగా ఉంచుతుంది.
చర్మాన్ని మృదువుగా చేస్తుంది.
ఇది చర్మ నలుపు ని తగ్గిస్తుంది.
చర్మానికి ప్రకాశవంతమైన అందాన్ని ఇస్తుంది.
ఇది అవాంఛిత జుట్టును తొలగించడంలో సహాయపడుతుంది.

శెనగపిండి ఫేస్ ప్యాక్
కలబంద మరియు శెనగపిండి ఫేస్ ప్యాక్

## కావాల్సినవి

1 టీస్పూన్ శెనగపిండి
1 టీస్పూన్ కలబంద గుజ్జు

## మీరు ఏమి చేయాలి

ముందుగా 1 స్పూన్ శెనగపిండి మరియు కలబంద గుజ్జును తీసుకుని వాటిని మెత్తని పేస్ట్ వచ్చేవరకూ రెండింటినీ బాగా కలపండి. వచ్చిన మిశ్రమాన్ని మీ మొహానికి ఫేస్ ప్యాక్ లాగా రాసుకుని 10-15 నిమిషాలు అలాగే ఉంచండి. చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి.

మీరు దీన్ని ఎంత తరచుగా చేయాలి
వారానికి రెండుసార్లు లేదా మూడుసార్లు చేయండి

# ఎండాకాలంలో వ్యాయామం చేస్తున్నారా? ఈ జాగ్రత్తలు పాటించండి



వర్కవుట్స్

కాలంతో సంబంధం లేకుండా క్రమం తప్పకుండా చేయాల్సిందే. చలికాలమైనా, ఎండాకాలమైనా శరీరానికి ఎప్పుడూ తగిన శ్రమ కల్పించినప్పుడే ఆరోగ్యంగా ఉంటాం. అయితే చాలా మంది చలికాలం రాగానే జిమ్‌లకు వెళ్లడం ప్రారంభిస్తారు, కండలు పెంచాలని వర్కవుట్స్ చేసేస్తుంటారు, ఉదయమే లేచి బ్యాడ్మింటన్ లాంటివి ఆడుతుంటారు. అయితే చలికాలంలో కండలు పెంచాలనుకునే వారు జిమ్ లకు వెళ్తే.. ఎండాకాలంలో బరువు తగ్గాలనుకునే వారు జిమ్‌లకు వెళ్తారని అనుకుంటారు. ఏది ఏమైనా మీరు సమ్మర్ లో వ్యాయామాలు చేయాలనుకుంటే మాత్రం తప్పకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా ఔట్ డోర్ వర్కవుట్స్ చేసే వారు తప్పనిసరిగా కొన్ని నియమాలు పాటించాలి. అప్పుడే అన్ని రకాలుగా వ్యాయామం సాఫీగా సాగిపోతుంది. వేసవికాలంలో వ్యాయామం చేయాలనుకుంటే ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి, ఎలాంటి నియమాలు పాటిస్తే సమ్మర్‌లో వర్కవుట్స్ సాఫీగా ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం. సరైన దుస్తులు ఎంచుకోవాలి: సరైన దుస్తులు ఎంచుకోవాలి: ఎండాకాలంలో చెమట ఎక్కువగా వస్తుంది. అందుకే వీలైనంత సౌకర్యంగా ఉండే దుస్తులు ధరించాలి. కాటన్ దుస్తులు అయితే చెమటను పీల్చుకుంటాయి. చాలా మంది కాటన్ దుస్తులు వేసుకోవాలని చెబుతుంటారు. అయితే కాటన్ దుస్తులు చెమటను పీల్చుకుని బరువుగా మారతాయి. అందుకే వదులుగా ఉండే దుస్తులు ధరించి ఎప్పటికప్పుడు చెమటను తుడుచుకోవాలి. శరీరంలో 50-70 శాతం నీరు ఉంటుంది. వేసవిలో శరీరం సరిగ్గా పని చేయడానికి నీరు చాలా అవసరం. శరీరం నుండి వ్యర్థాలు చెమట, మూత్రం రూపంలో బయటకు వెళ్లిపోతుంది. అలా శరీరంలో నీరు తగ్గుతుంది. దానిని భర్తీ చేయకపోతే డీహైడ్రేషన్ కు గురవుతాం. అలా కావొద్దంటే రోజూ తగినంత నీరు తాగాలి. చేసే పనిని బట్టి నీరు తాగుతుండాలి. వ్యాయామం చేసేటప్పుడు కూడా మధ్య మధ్యలో నీరు తాగుతుండాలి. వికారం, వాంతులు, మూత్రపిండ వైఫల్యం వంటి డీహైడ్రేషన్ యొక్క కొన్ని తీవ్రమైన ప్రభావాలను నివారించడానికి ఇది సాయం చేస్తుంది. పగలు నిద్రపోతున్నారా? పగటి పూట ఖచ్చితంగా ఎందుకు నిద్రపోకూడదు? పగటి నిద్రతో శరీరానికి భయకరమైన నష్టం...పగలు నిద్రపోతున్నారా? పగటి పూట ఖచ్చితంగా ఎందుకు నిద్రపోకూడదు? పగటి నిద్రతో శరీరానికి భయకరమైన నష్టం... శరీరం చెప్పేది వినాలి: శరీరం చెప్పేది వినాలి:




ఎండాకాలం చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎండ వేడిమిని తట్టుకోవడం కొంత మందికి చాలా కష్టంగా ఉంటుంది. మీరు వ్యాయామం చేస్తున్నప్పుడైనా శరీరం చూపించే కొన్ని సూచనలను చాలా జాగ్రత్తగా గమనించాలి. విపరీతమైన దాహం, వికారం, తిమ్మిర్లు, నోరు పొడిబారడం లాంటి సంకేతాలు కనిపిస్తే వెంటనే వర్కవుట్స్ ఆపేసి చల్లని ప్రదేశంలో కాసేపు సేదతీరాలి. నిమ్మరసం, గ్లూకోజ్ వాటర్ లాంటివి తాగిన తర్వాత తిరిగి తేలికపాటి వర్కవుట్స్ చేయవచ్చు.

AP 4PG 04 06 2025 WEDNESDAY qxp_Layout 1 03-06-2025 10:52 PM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిసున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com